# మనం

అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

శనివారం - 22 - మార్చి - 2025 : పేజీలు 8




## అనంతపురం అభివృద్ధికి మరింత నిధులు కేటాయించండి

### పార్లమెంటు సమావేశంలో అనంత ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



**అనంతపురం మార్చి 21 మనం బ్యూరో:** అనంతపురం జిల్లా అభివృద్ధికి మరింత నిధులు కేటాయించాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ కోరారు. శుక్రవారం జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో ఆయన ప్రసంగించారు. పార్లమెంట్లో కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖకు మంజూరైన నిధులపై జరిగిన చర్చలో పాల్గొన్న అనంతపురంఎంపీఅంబికా లక్ష్మీనారాయణ అనంతపురం జిల్లాకు మరింత నిధులు కేటాయిం చాలని కోరారు. ఈ సందర్భంగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్. పాటిల్‌కు

మిగతా 2లో

## ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలపండి



✦ జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

*ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలపండి. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు.శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు ఎన్నికల అధికారులతో కలిసి జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియను మరింత పటిష్టం చేసే ఉద్దేశంతో భారత ఎన్నికల సంఘం అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి అవసరమైన సూచనలు, సలహాలు తీసుకుంటుందన్నారు. అదేవిధంగా ఎన్నికల సమయంలోనే కాకుండా ముందుగానే ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ, మార్పులు, చేర్పులు,, తొలగింపు, ఓటర్ల సంఖ్య అనుగుణంగా నూతన పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు వంటి అంశాలపై చర్యలకు భారత ఎన్నికల సంఘం ఆదేశించిందన్నారు.*



**పుట్టపర్తి, మార్చి 21మనం న్యూస్ :** 29-11-24 తేదీ నుండి 21.3.25 వరకు ఫారం-6 స్వీకరించబడిన దరఖాస్తులు 3676, ఫారం-7 నందు 1193 దరఖాస్తుల స్వీకరించబడినది, ఫారం-8 నందు 6938 దరఖాస్తుల స్వీకరించబడినది. జిల్లాలో ఈ తేదీ నాటికి 14,12,177 మంది ఓటర్లు ఉన్నారు. పురుషులు 7,01,586 మంది ఓటర్లు, స్త్రీలు 7,10,527 మంది ఓటర్లు ట్రాన్స్ జెండర్ 64 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. 1576 మొత్తం పోలింగ్ స్టేషన్లో సంఖ్య ఉన్నాయని తెలిపారు. ఎన్నికల సమయంలోనే కాకుండా ఓటర్ల జాబితా ,స్వచ్ఛకరణ, మార్పులు, చేర్పులు తొలగింపు, ఓటర్ల సంఖ్య అనుగుణంగా, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, ప్రతిపాదనలు వంటి అంశాలపై చర్యలకు భారత ఎన్నికల సంఘం ఆదేశించిందన్నారు. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలు ప్రతినిధులు తప్పులు లేని ఓటరు జాబితా తయారీ, పోలింగ్ శాతం పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలు, 18-19 వయసుగల యువత ఓటు నమోదు వంటి అంశాలపై తమ సూచనలు, సలహాలు అందించాలని

మిగతా 2లో

## గృహ నిర్మాణంలో బీసీలకు అదనపు ఆర్థిక సాయం

- పరీక్షా కేంద్రాలలో ఇన్చార్జిలకే బాధ్యత
- చిన్న పొరపాట్లు జరగకుండా 10వ తరగతి పరీక్షలను పటిష్టంగా నిర్వహించాలి
- వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, కలెక్టరేట్ మార్చి 21 మనంన్యూస్ :** చిన్నచిన్న పొరపాట్లు కూడా జరగకుండా 10వ తరగతి పరీక్షలను పటిష్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి 10వ తరగతి పరీక్షలు, హౌసింగ్, పిజిఆర్ఎస్, ఐవిఆర్ఎస్ కాల్స్, జి.ఎస్.డబ్ల్యు.ఎస్, హెల్త్, తదితర అంశాలపై ఆయా శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, డీఎల్డిఓలు, తహసీల్దార్ లు, ఎంపీడీవోలు, ఎంఈఓలు, హౌసింగ్ ఏఈలు, ఇతర క్షేత్రస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలను పరీక్షలను

మిగతా 2లో

## విజయవాడ దుర్గమ్మ సన్నిధిలో పరిటాల కుటుంబ సభ్యులు



✦ ఎమ్మెల్యే సునీతతో పాటు ఇతర కుటుంబసభ్యుల ప్రత్యేక పూజలు

✦ పున్నమి ఘాట్ నుంచి బోట్‌లో విహారం

✦ భవాని ఐల్యాండ్ ద్వీపాన్ని సందర్శించిన పరిటాల కుటుంబ సభ్యులు

**అనంతపురం, మార్చి 21 మనంన్యూస్ :** రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కుటుంబ సభ్యులు శుక్రవారం విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. ధర్మవరం టిడిపి ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ సతీమణి జ్ఞాన, పిల్లలతో పాటు, సోదరునితోకలిసిఎమ్మెల్యేసునీత దుర్గమ్మ ఆలయానికి వెళ్లారు. ఆలయ అధికారులు, అర్చకులు ఎమ్మెల్యే కుటుంబానికిఘనంగా స్వాగతం పలికారు. అనంతరంఅమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో అర్చకులు వారికి

మిగతా 2లో



## హత్య కేసులో నలుగురు ముద్దాయిలు అరెస్ట్



**హిందూపురం టౌన్ మార్చి 21 మనం న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ రత్న ఆదేశాలతో హిందూపురం యస్ పిడిఓ మహేష్ పర్యవేక్షణలో పట్టణంలో ఇటీవల జరిగిన హత్య కేసు దర్యాప్తు అధికారి కె.జనార్ధన్ సి ఐ అంజినేయులు, 2 టౌన్ ఇన్స్పెక్టర్ జి. అబ్దుల్ కరీం, యస్ ఐ శ్రీధర్ మరియు వారి సిబ్బంది ప్రత్యేక టీంగా ఏర్పడి నలుగురు ముద్దాయిలను అరెస్ట్ చేసి కేసును ఛేదించారు. పోలీసుల కథనం వివరాల మేరకు శుక్రవారం డిఎస్పీ మహేష్ మరియు సిఐలు 1 టౌన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ముద్దాయిల వివరములు తెలిపారు. స్థానిక చౌడేశ్వరి కాలనీ చెందిన షేక్ మహమ్మద్ షఫీ(30) ఇదే చిరునామాకు చెందిన షేక్ తౌఫిక్ ఏటోఫీ (27 ) రేష్మా (23)సలీమా ఏ సల్మా (48)లను అరెస్టు చేసినట్లు డియస్ పి పేర్కొన్నారు. ఈ కేసులో ప్రధాన ముద్దాయి అయిన ఏ 1 షేక్ మహమ్మద్ షఫీ తన భార్య రేష్మా ఏ అయేషాతో మృతుడు సద్దాం బేగ్ మధ్య అక్రమ సంబంధం ఉందనే అనుమానంతో ఈనెల17నమ. 3 గంటల సమయంలో శాంతినగర్‌లో ఉన్న రేష్మ మృతుడు సద్దాం బేగ్ పని చేసే రేషం ఫ్యాక్టరీ వద్ద ముద్దాయిపై

మిగతా 2లో

## సింగనమల చెరువులో 115 మంది సభ్యులు ఉంటే, 216 మందితో సొసైటీ దోపిడీ



- పాత సభ్యుడు, సభ్యత్వం కోరగా సొసైటీ ప్రెసిడెంట్ దౌర్జన్యకాండ
- అనధికారికంగా చెరువులో దిగుతున్న సభ్యులపై చర్యలు తీసుకుంటాం : డిడి మత్స్య శాఖ

**అనంతపురం క్రైమ్ మార్చి 21 మనంన్యూస్ :** కలం ఇతరుల చేయి పై ఆధారపడితే విధులు నిర్వహించే కలం మూగబోయెను అన్నచందంగామత్స్య శాఖ వైఖరి నెలకొంది. వివరాలు ఇలా... స్థానిక శింగనమల చెరువులో మత్స్య శాఖ ఆధ్వర్యంలో గతంలో సభ్యత్వం కలిగి సుమారు 10 సంవత్సరాలు జాలరుడిగా బెస్త శ్రీనివాసులు జీవనం సాగించారు. కరోనా సమయంలో స్థానిక చెరువులో నీళ్లు లేకపోయేసరికి ఉపాధి రీత్యా వలస వెళ్లి ప్రస్తుతం తిరిగి స్థానిక ఆధారంతో తిరిగి సభ్యత్వం పొందిపొందాలనిఅర్జిదారుడుశాఖ ఉన్నతాధికారి, స్థానిక చెరువు సొసైటీ నాయకులకు, పలువురికి విన్నవించుకోగా వాటిని సంఘం వారు వ్యక్తిగతంగా భావించి అధికారులను శాసిస్తూ సభ్యత్వాన్ని

మిగతా 2లో

## ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలపండి

జిల్లా కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు తమ పార్టీలకు చెందిన బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలన్నారు. అదేవిధంగా జిల్లా యంత్రాంగం నుంచి అన్ని నియోజకవర్గాల్లో బూత్ స్థాయి అధికారులు(బి.ఎల్.ఓ) నియమించి,త్వరలో అందరికీ శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో డీఆర్వో విజయ సారధి, కలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ ఎమ్మార్వో జాకీర్ హుస్సేన్ , టిడిపి పార్టీ ప్రతినిధులు వి.అంజనప్ప, శ్రీనివాసులు, వెంకట నాయుడు, జనసేన అబ్దుల్ ఖాదర్, బిజెపి షేక్ ఓబులేష్, సిపిఎం, అంజి, బీఎస్పీ ఏ సుబ్బరాయుడు, వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీప్రతినిధిపిరంగారెడ్డి ఇతర ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ దుర్గమ్మ సన్నిధిలో పరిటాల కుటుంబ సభ్యులు

ప్రత్యే కంగా ఆశీర్వచనాలు అందజేశారు. ఆ తర్వాత తన కుటుంబసభ్యులతో కలిసి పున్నమి ఘాట్ నుంచి బోట్ ప్రయాణం చేశారు. తన మనవడు, మనవరాలితో ఎమ్మెల్యే సునీత ఎంతో సందడిగా గడిపారు. భవాని ఐల్యాండ్ ద్వీపాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ శుక్రవారం రోజు దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులు మా కుటుంబంతో పాటు రాష్ట్ర ప్రజలపై ఉండాలనిఆకాంక్షించారు.భవానిద్వీపాన్ని సందర్శించేందుకు బోటులో వెళ్లడం ఒక ప్రత్యేక అనుభూతినిచ్చిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోపర్యాటకరంగంఎంతోఅభివృద్ధి చెందుతోందని ఆమె అన్నారు.

## హత్య కేసులో నలుగురు ముద్దాయిలు అరెస్ట్

ఇద్దరితో గొడవపడగా అందులో ఏ 1 కు నుదిటి మీద రక్త గాయాలయ్యాయి. ఆ విషయంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేశారు.తరువాత ఏ 1 ముద్దాయి పై దాడి జరిగిన విషయం ఏ 2 నుండి ఏ 4 ముద్దాయిలకు ఫోన్ లో తెలపగా పై ముగ్గురు స్కూటర్ లో హిందూపురం టౌన్ కు వచ్చి తరువాత ఏ 1 నుండి ఏ 4 నలుగురు పై జరిగిన సంఘటన వలన వారికి మర్యాద పోయిందని మృతుడి మీద ద్వేషం పెంచుకొని ఎలాగైనా చంపాలని కసి తీర్చుకోవాలని కుట్రపన్ని ఏ1 నుండి ఏ4 ముద్దాయిలమృతుడు సద్దాం బేగ్ కోసం వెతుకుతూ వుండగా ఈ నెల 18 న రాత్రి సుమారు 11-10 గంటల సమయంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వున్న మృతుడు మరియు ఏ 1 భార్య రేష్మ ఏ అయేషా, అబూబకర్ లు వుండగా ఏ1 నుండి ఏ4 ముద్దాయిలు మృతుడిని ఆసుపత్రి నుండి బలవంతంగా ఎత్తుకొని స్కూటర్ నందు పోతుండగా ఏ1 భార్య మరియు అబూబకర్ అడ్డుకొనగా వారిని తోసి వేసి మృతుడిని స్కూటర్ లో తీసుకొనిపోయి గురునాథ్ టాకీస్ వద్దకు స్కూటర్‌లో రాగ అక్కడ స్కూటర్‌లో అంత మంది వెళితే పోలీస్ వారు పట్టుకొంటారని భయపడి ఏ3, ఏ4 స్కూటర్ దిగి, ఏ1, ఏ2లు ఇద్దరు మాత్రమే మృతుడిని బండిలో బలవంతంగా తీసుకొనిపోయి మలుగూరు-రంగాపురం మట్టి రోడ్డులో చెరువు వద్ద వెళ్లగానే అక్కడ తొలి ముద్దాయిలిద్దరు ముందుగానే తెచ్చుకొన్న మచ్చు కొడవలితో మృతుడితో రేష్మతో అక్రమ సంబంధం పెట్టుకొంటావా, మేము ఎన్ని సార్లు చెప్పిన నీలో మార్పు రాలేదని నిన్ను చంపితే తప్ప మాకు మనశ్శాంతి వుండదని మచ్చు కొడవలితో మృతుడి గొంతు, మెడ మీద ఒకరి తర్వాత ఒకరు నరికి చంపినారని పోలీసులు తెలిపారు.ఈ విషయంలో ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ నందు 62/2025 కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో హిందూపురం 1 టౌన్ ఇన్ చార్జ్ ఇన్స్పెక్టర్ కె. జనార్ధన్ నాయకత్వంలో పోలీస్ సిబ్బంది ఈ నెల 20 న నిందితులను అరెస్ట్ చేశారు. వారి నుండి హత్యలో ఉపయోగించిన మచ్చు కొడవలి, సుజుకి యాక్సెస్ స్కూటీని స్వాధీనం చేసుకున్నారు.హత్య కేసును చేదించి నలుగురు ముద్దాయిలను అరెస్ట్ చేసిన సిఐలు కె.జనార్ధన్, అంజినేయులు, అబ్దుల్ కరీమ్, శ్రీధర్ వారి సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

# గృహ నిర్మాణంలో బీసీలకు అదనపు ఆర్థిక సాయం

ఎలాంటి ఇబ్బంది లేకుండా సజావుగా, పకడ్బందీగా నిర్వహించేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో నియమించిన సూపర్వైజర్లు, ఇన్విజిలేటర్లకు శిక్షణ ఇవ్వాలన్నారు. పరీక్ష కేంద్రంలో నియమించిన అందరికీ ఐడి కార్డులు ఇవ్వాలని, 144 సెక్షన్ ను పరీక్ష కేంద్రాల వద్ద అమలు చేయాలని, దానిని తనిఖీ చేయాలని, కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించాలన్నారు. పరీక్షలు రాసేందుకు వచ్చే విద్యార్థులకు ఇబ్బంది లేకుండా సమయ వేళలకి ఆర్టీసీ బస్సులను నడపాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాలలో తాగునీరు, సరిపడేలా కుర్చీలు, లైటింగ్, ఫ్యాన్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్స్ ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రం ఇన్చార్జి ఇందుకు బాధ్యత తీసుకోవాలన్నారు. ఎలాంటి అంతరాయం లేకుండా పరీక్ష కేంద్రాలకు విద్యుత్ సరఫరా చేసేలా చూసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద బాధ్యతగల హెడ్మాస్టర్ లను నియమించాలన్నారు.హౌసింగ్‌కి సంబంధించి వెనుకబడిన తరగతుల గృహ నిర్మాణం లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సహాయం గురించి క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డ్ అమినిటీ సెక్రటరీలు దీనిపై ప్రత్యేక దృష్టి సారించి ఈ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణానికి సంబంధించి నియోజకవర్గ స్థాయిలో హౌసింగ్‌పైసమీక్షనిర్వహించాలని, ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలన్నారు. హెల్త్ కి సంబంధించి పీఎం జన ఆరోగ్య యోజనలో పురగతి తీసుకొచ్చేందుకు పట్టణ, మండల ప్రాంతాల్లో సమీక్ష నిర్వహించాలన్నారు. వెక్టార్ కంట్రోల్ హైజనిక్ యాప్, తదితర అంశాల్లో పెండింగ్ పూర్తి చేయాలన్నారు. జి.ఎస్.డబ్ల్యు.ఎస్ అంశాలకు సంబంధించి బయోమెట్రిక్ అటెండెన్స్ సచివాలయ ఉద్యోగులు ప్రతిరోజు 100 శాతం నమోదు చేసేలా పర్యవేక్షణ చేయాలన్నారు. పి4 సర్వే 74 పెండింగ్ ఉందని, తక్షణమే పూర్తి చేయాలన్నారు. మిస్సింగ్ ఎంప్లాయిస్ హౌస్ హోల్డ్ రిపోర్ట్స్, మిస్సింగ్ సిటిజన్స్ ఇన్ హౌస్ హోల్డ్, నాన్ రెసిడెన్స్ ఆఫ్ ఏపీ, చిల్డ్రన్ విథౌట్ ఆధార్, ఏపీ సేవా సర్వీసెస్ చార్జెస్ పెండింగ్, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, తదితర అంశాలపై పెండింగ్‌ని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఈనెల 22వ తేదీన ప్రపంచ జల దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు వారి పరిధిలో ఫారంపాండ్స్ పనులను ప్రారంభించాలని, ఇందులో ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి వారిని భాగస్వామ్యం చేయాలన్నారు. ఫారంపాండ్స్, రోడ్ల నిర్మాణ పనులను నాణ్యతగా చేపట్టాలని ఆదేశించారు. పిజిఆర్ఎస్ సిటిజన్స్ ఫీడ్బ్యాక్ సంబంధించి సచివాలయ ఉద్యోగులు ఇంటి వద్దకు వెళ్లి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలన్నారు. జిల్లాలో 27,696 పిజిఆర్ఎస్ దరఖాస్తులు పరిష్కారం చేయడం జరిగిందని, వాటికి సంబంధించి పెండింగ్ ఉన్న సిటిజన్స్ ఫీడ్ బ్యాక్ ని చేపట్టాలన్నారు. ఆయా మండలాల ఎంపీడీవోలు వచ్చే 24 గంటల్లో పిజిఆర్ఎస్ సిటిజన్స్ ఫీడ్ బ్యాక్ ని క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి వ్యక్తిగతంగా ఫీడ్ బ్యాక్ సేకరించా లన్నారు. మండల/ పట్టణాల పరిధిలో ఫీడ్బ్యాక్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిపిఒ నాగరాజునాయుడు, డీఈవో ప్రసాద్‌బాబు, హౌసింగ్ పిడి శైలజ, జి.ఎస్.డబ్ల్యు.ఎస్ జిల్లా కోఆర్డినేటర్ ధనుంజయ్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సింగనమల చెరువులో 115 మంది సభ్యులు ఉంటే, 216 మందితో సొసైటీ దోపిడీ

మొదటిపేజీ తరువాయి...

అంగీకరించక బెదిరిం పులకు పాల్పడుతున్న వైఖరి నెలకొందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ నేపథ్యంలో సదరు చెరువులో శాఖ పరిధిలోని అధికారికంగా 115 మంది సభ్యులు చలామణి అవుతున్న తరుణంలో సొసైటీ అండదండలతో అనధికారికంగా 216 మంది చేపలు వేటకు దిగుతున్నట్లు వెల్లడైంది. అదేవిధంగా అధికారికంగా సభ్యత్వం పొందిన 115 మందిలో కూడా స్థానికేతర ఆధారాలు లేకున్నా కూడా వారిని సభ్యత్వంలో వారికి నచ్చిన వారిని కొనసాగిస్తూ అక్రమ అవినీతి ఆగడాలకు పాల్పడుతున్నారు. దాదాపు చేపల వేటకు అధికారిక, అనధికారిక జాలరులు నెలకు నాలుగు సార్లు వేటకు దిగితే, ఒక్కొక్కసారి కి సుమారు 12 టన్నులు చేపలు పడుతున్నారు. అందులో ఒక్క కేజీకి గాను సొసైటీ నాయకులకు పది రూపాయల చొప్పున వారికి కమిషన్ రూపంలో సుమారు లక్ష రూపాయల పైబడి నగదును వారి సొంతం చేసుకుంటున్నారు. వీటిలో శాఖకు కూడా బాగా ముందని విశ్వసనీయ సమాచారం నెలకొంది. ఇటువంటి అక్రమాధికారికా ఆగడాలు బయటకు వస్తాయని పాత సభ్యత్వం కలిగిన సదరు జాలరుడిని సభ్యత్వం కలిగించకుండా, శాఖ ఉన్నతాధికారి సైతం లెక్కచేయకుండా మేము అతనిని సభ్యత్వం కల్పించమని, అతనికి సభ్యత్వం కలిగించిన స్థానికంగా నివాసానికికారకులైనవారి పైన, ఎక్కువ మాట్లాడితే అతను సింగనమల నియోజకవర్గం లోని మనుగడ సాగించలేరని బహిరంగంగానే బెదిరింపులకు దిగుతున్నారని బాధితుడువాపో యారు. వీటిపై శాఖ ఉన్నతాధికారి అనధికారి కంగా చేపల వేటకు దిగుతున్న వ్యక్తుల పై చర్యలు తీసుకుంటూ వారిని చెరువులోకిదిగనివ్వకుండాచర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే ప్రస్తుతం సభ్యత్వానికి అభ్యర్థిస్తున్న సదరు వ్యక్తికి సభ్యత్వాన్ని కూడా విచారించి న్యాయం చేస్తామని ఆయన తెలిపారు.

## అనంతపురం అభివృద్ధికి మరింత నిధులు కేటాయించండి

మొదటిపేజీ తరువాయి...

దేశంలోని నీటి భద్రతను మెరుగు పరిచేందుకు చేస్తున్న కృషికి ఆయన అభినందనలు తెలియజేసారు. 2025-26 బడ్జెట్‌లో జలశక్తి మంత్రిత్వ శాఖకు రు.99,503 కోట్లు కేటాయించడం, ప్రాధాన్యత సంపన్నమైన అడుగు అని ఎంపీ కొనియాడారు.అయితే, అనంతపురం జిల్లా దేశంలో రెండవ అత్యల్ప వర్షపాతం నమోదయ్యే ప్రాంతంగా ఉండటంతో అనంత రైతులు తీవ్రంగా సాగు నీటి సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. కనుక తమ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 2014-2019 మధ్య చేపట్టిన పలు ప్రాజెక్టుల ద్వారా మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ విస్తరణ, డ్రిప్, స్ప్రింక్లర్ల సాగుకు అధిక సబ్సిడీలు అందించామన్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు 90శాతం, ఇతర రైతులకు 80శాతం వరకు సబ్సిడీలు ఇచ్చి బోరు సాగును ప్రోత్సహించినట్లు ఆయన గుర్తు చేశారు. అలాగే, పట్టిసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి-కృష్ణా నదులను అనుసంధానం చేసి రాయలసీమ భవిష్యత్తుకు మార్గదర్శనం చేసామన్నారు.అయితేగతకొన్నిసంవత్సరాలుగాఈ ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. ముఖ్యమైన లిఫ్ట్ పంపులు నిలిచిపోవడం, కాలువలు అసంపూర్తిగా ఉండటంతో రైతులు మరింత ఇబ్బందులు పడుతున్నారన్నారు. పోలవరం ప్రాజెక్ట్ పనులు సత్వరం పూర్తయ్యేలా చూడాలన్నారు. అనంతపురం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మరింత సహకరించాలని ఆయన కోరారు. అంతేగాక, అనంతపురాన్ని గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేకంగా సంవత్సరానికి రు.100 కోట్లు స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద మంజూరు చేయాలని కోరారు. అదనంగా రైతులకు ఉచిత సోలార్ పంపులను అందించే అవకాశాలను కూడా పరిశీలించాలని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ విజ్ఞప్తి చేసారు.



# సెర “ ఆధ్వర్యంలో ఆర్.ఓ ప్లాంట్ పునరుద్ధరణ

**రామగిరి మార్చి 21 మనం న్యూస్ :** కంబదూరు మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామంలో త్రాగునీటి ఆర్ ఓ ప్లాంటును - సెర “ స్వచ్ఛంద సంస్థ శుక్రవారం ప్రారంభించారు. గ్రామంలో త్రాగునీటి కోసం సుజలాన్ ఫౌండేషన్ వారు గత రెండు సంవత్సరాల క్రితం ఈ వాటర్ ప్లాంట్‌ను నిర్మించి నిర్వహణ బాధ్యత గ్రామస్తులకు అప్పగించారు. అయితే గ్రామస్తుల నిర్వహణ సరిగా లేకపోవడంతో వినియోగం లేక నిరుపయోగంగా ఉండేది. గ్రామ ప్రజలు అధిక ధరలు వెచ్చించి త్రాగునీరు కొనేవారు. సమస్యను తెలుసుకున్న సెర సంస్థ వారు సుజలాన్ ఫౌండేషన్ వారితో సంప్రదించి ఆర్వో ప్లాంట్ పునరుద్ధరణ చేసి త్రాగునీటి సమస్య పరిష్కారానికి సహకరించాలని కోరారు. స్పందించిన సుజలాన్ ఫౌండేషన్ వారు పునరుద్ధరణ కోసం కొంత ఆర్థిక సహాయం అందించగా, స్థానిక గ్రామ సర్పంచ్ సొంత నిధులనుండి మరి కొంత సహాయం అందించడంతో పునరుద్ధరణ కార్యక్రమాలు మరియు విద్యుత్ బకాయిలు చెల్లించిప్లాంటునుశుక్రవారంగ్రామసర్పంచ్ ముత్యాలమ్మ, సెర స్వచ్ఛంద సంస్థ సీఈవో ఎస్. కుల్లాయి స్వామి, సిబ్బంది ఘనంగా పునః ప్రారం భించారు. ఈ సందర్భంగా కుల్లాయి స్వామి మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు రాకుండా నిర్వహణ కమిటిని ఏర్పాటు చేసి, బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేసుకోవాలని, నీళ్లు అమ్మగా వచ్చిన డబ్బులతో మంచిగా నిర్వహణ చేసుకోవాలన్నారు. వీటి నిర్వహణ కోసం ఒక వ్యక్తిని నియమించుకోవాలని, రాబోయే రోజులలో నిధుల కోసం రివాల్వింగ్ ఫండ్ పద్ధతిని పాటించాలని తెలియజేశారు. గ్రామ సర్పంచ్ ముత్యాలమ్మ మాట్లాడుతూ గ్రామంలోని పాఠశాలకు ఉచితంగా మంచినీరును అందించాలని, ప్రారంభోత్సవం శుభ సందర్భంగా గ్రామ ప్రజలకు ఉచితంగానీటిని అందించాలనికోరారు. ఈ కార్యక్రమంలో సెర సిబ్బంది, గ్రామ ప్రజలు అధిక పాల్గొన్నారు.





# ఎస్సీలుగా బేడ బుడగ జంగాల కులాలు

- కేంద్రానికి సిఫార్సు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం - అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు, పవన్ చిత్రపటాలకు పాలభిషేకాలు



**అనంతపురం సిటీ ప్రతినిధి,మార్చి 21 మనంన్యూస్ :** బేడ బుడగ జంగాలను ఎస్సీల్లో చేర్చాలని కేంద్రానికి సిఫార్సు చేస్తూ నిన్న రోజున అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన తీర్మానించారు. ఈ నిర్ణయంపై హర్షిస్తూ అనంతపురం నగరంలోని టిడిపి కార్యాలయం నందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు అనంతపురం అర్బన్ టిడిపి నాయకులు, బేడ బుడగజంగాలనాయకులుపాలాభిషేకం నిర్వహించారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నాయకులు పేర్కొన్నారు. అత్యంత వెనుకబడిన తమను ఎస్సీల్లో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేయడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారం, టిడిపి నాయకులు శిరిశాల రాంబాబు, శిరిశాల అంజి, ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వన్నూరప్ప, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు సాకే వెంకటేష్, టిడిపి నాయకులు ఎన్ బీకే నారాయణ స్వామి, శ్రీకాంత్, శివకృష్ణ, చిన్న మారెప్ప, కొండ, రమేష్, కుళ్లాయప్ప, జమ్మయ్య, చంద్ర, ఎర్రి స్వామి, లక్ష్మయ్య, మహేష్, రాము, రాజు, జయ, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బిజెపి అధ్యక్షుని ఆధ్వర్యంలో జిల్లా పార్టీ సంస్థాగత సమావేశం



**పుట్టపర్తి మార్చి 21 మనంన్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా పార్టీ సంస్థాగత సమావేశం శుక్రవారం శ్రీ సత్య సాయి జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు గోరంట్ల మోహన్ శేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సంఘటనా మంత్రి మధుకర్ జి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోనల్ ఇంచార్జ్ బిట్రా శివ నారాయణ ముఖ్యఅతిథిగాపాల్గొని నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీని సంస్థాగతంగా ఎలా ముందుకు తీసుకెళ్లాలని మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు దిశా నిర్దేశంచేసారు. ఈకార్యక్రమంలోరాష్ట్రజిల్లా మండల నాయకులు పాల్గొన్నారు



## రోడ్డు భద్రతా నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యాలు చేరండి



**అనంతపురం క్రైమ్ మార్చి 21 మనంన్యూస్ :** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అనంతపురం రూరల్ డిఎస్పి ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం రోడ్డు మరియు కదిరి జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీలు నంబరు ప్లేట్లు లేని 60 ద్విచక్ర వాహనాలు స్వాధీనం... నంబరు ప్లేట్లు అమర్చుకుని తీసుకెళ్లాలని సూచనలు చేసిన పోలీసులుప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యాలు చేరుకోవాలని అనంతపురం రూరల్ డిఎస్పి టి వెంకటేశ్వర్లు సూచించారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు రూరల్ డిఎస్పి ఆధ్వర్యంలో అనంతపురం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కళ్యాణదుర్గం రోడ్ లోనూ మరియు ఇటుకలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆకుతోటపల్లి వద్ద వాహనాలు తనిఖీలు నిర్వహించారు. హరహదారుల గుండా వచ్చి వెళ్లే టూ వీలర్లు, ఫోర్ వీలర్లను ఆపి క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. ముఖ్యంగా నంబర్ ప్లేట్లు లేని 60 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. నంబర్ ప్లేట్లు అమర్చుకొని తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం వాహనదారులతో డిఎస్పి మాట్లాడారు. ప్రతి టూ వీలర్ వాహన చోదకుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. సెల్ఫోన్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవింగ్ లకు దూరంగా ఉండాలన్నారు. త్రిబుల్ రైడింగ్ కు స్వస్తి పలకాలన్నారు. అతివేగంగా ప్రయాణించడం కూడా ప్రమాదకరమైనదేనని సూచించారు. అంతేకాకుండా... ఆటోలు పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే చట్టపరంగా రోడ్ సేఫ్టీ ఉల్లంఘనలపై చర్యలు తీసుకుంటామన్నారు. డీఎస్పీ తో పాటు అనంతపురం రూరల్ సిఐ ఎస్ఐలు శేఖర్, హేమంత్ కుమార్, రాంబాబు, విజయ్ కుమార్, తదితరులు ఉన్నారు

## పదవ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాల వద్ద ప్రతిష్టంగా బస్తీ నిర్వహించిన సీఐ కౌలుట్లయ్య



**సింగనమల మార్చి 21 మనంన్యూస్ :** అనంతపురం జిల్లా శింగనమల మండల కేంద్రంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రాల వద్ద ప్రతిష్ట ంగా బస్తీ నిర్వహిస్తున్నట్లు శింగనమల సీఐ కౌలుట్లయ్య తెలిపారు. మండల కేంద్రంలో,ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాల, కెజిబివి పాఠశాల వద్ద కు వెళ్లి పరీక్ష కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్ లు, పర్సులు ,ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాల్లోకి తీసుకెళ్లకుండా క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నట్లు తెలియజేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్అమలుచేస్తున్నట్లు తెలిపారు. అలానే ప్రతి విద్యార్థి విద్యార్థినిలు అత్యంత ఉత్తీర్ణతసాధించిభవిష్యత్తులోఉన్నతస్థాయికిఎదగాలనిఅన్నారు ఈ కార్యక్రమం లో ఎఎస్ఐ చితంబరయ్య,సిబ్బంది రాజేష్ , అంజనేయులుపాల్గొన్నారు.

## డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేరును తొలగించడం దుర్మార్గకరమైన చర్య

- అమరాపురం ఎంపీపీ ఈరన్న

**అమరాపురం, మార్చి 21,మనంన్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, అపారభగీరథుడు స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరును తొలగించడం దుర్మార్గపు చర్యనని, ఎంతో బాధాకరమని అమరాపురం ఎంపీపీ వాల్మీకి ఈరన్న తీవ్రంగా ఖండి%శీ%చారు. శుక్రవారం తన కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ విశాఖపట్టణం అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంకు ఉన్న వైయస్ఆర్ వారి పేరును ఎన్డిఏ కూటమి ప్రభుత్వం తొలగించడం సరైన పద్ధతి కాదన్నారు. వైయస్ రాజన్న ఈ రాష్ట్రాన్నికి, రాష్ట్ర పజల సంక్షేమం, అభివృద్ధి కొరకు ఎంత గానో కృషిచేశారన్నారు. అలాంటి మహనీయుని పేరునుగాని, విగ్రహాలను గాని, తొలగించినంత మాత్రాన ఆయన పేరును ప్రజల మనసులో ఎన్నటికీ తొలగించలేరన్నారు. ప్రజల మనసులో శాశ్వతంగా నిలిచిపోయిన పేరు డాక్టర్ వైయస్ఆర్ దే నన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తి పేరును తొలగించిన కూటమి నిర్ణయాన్ని ప్రజలు ముక్త కంఠంతో వ్యతిరేకిసున్నర న్నారు. వైయస్ఆర్ పేరును విశాఖపట్నం స్టేడియానికి యథా విధిగా కొనసాగిస్తూ మళ్లీ రాజన్న పేరు పెట్టాలని ఎంపీపీ ఈరన్నడిమాండ్చేసారు. ఈకార్యక్రమంలో ఎంఎ ీ టీసీలు,వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం చంద్రబాబును కలిసిన ముంటిమడుగు కేశవరెడ్డి



**గార్లదిన్నె మార్చి21 మనంన్యూస్ :** అమరావతి అసెంబ్లీ సెక్రటేరియట్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసి నద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి. అనంతరం నియోజకవర్గ సమస్యలపై సీఎంతో ఆయన చర్చించారు.

## శ్రీసత్యసాయి జిల్లాలో పది పరీక్షకు 111 మంది విద్యార్థుల గైర్హాజరు

**పుట్టపర్తి మార్చి 21 మనంన్యూస్ :** శ్రీసత్యసాయి జిల్లాలో శుక్రవారం జరిగిన పదో తరగతి పరీక్షలకు 111 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కిష్టప్ప శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 104 కేంద్రాలలో శుక్రవారం జరిగిన ఇంగ్లీష్ పరీక్షకు రెగ్యులర్ విద్యార్థులు 104 మంది, ప్రైవేట్ విద్యార్థులు ఏడు మంది గైర్హాజరు అయినట్లుజిల్లా విద్యాశాఖ అధికారి కిష్టప్ప తెలిపారు



## ఘనంగా జూనియర్ పరిటాల రవి కుమార్తె నామకరణంమహోత్సవం

- అతిథులుగా మాజీ ఎమ్మెల్యే ఈరన్న తనయుడు సునిల్ కుమార్లు



**మడకశిర, మార్చి 21,మనంన్యూస్:** మడకశిర మండలం,సి. కొడిగేపల్లి గ్రామానికి చెందిన జూనియర్ పరిటాల రవి కుమార్తె నామకరణ మహోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా స్థానిక మాజీ ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న, తనయుడు టిడిపి యువ నాయకుడు డాక్టర్ సునిల్ కుమార్ లు హాజరయ్యారు. జూనియర్ పరిటాల కుటుంబ సభ్యులు, స్థానిక టిడిపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు చిన్నారిని ఆశీర్వాదించారు. కుటుంబసభ్యులకుశుభాకాంక్షలు తెలియజేసారు. తమఆహ్వానంమన్నించితమ కుటుంబంలో చేపట్టిన శుభ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులకు వారు శాలువా కప్పి, పూలమాలలువేసి ఘనంగా సన్మానించారు. అనంతరం వారితో పాటు టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు విందుభోజనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మడకశిర మాజీ ఎంపీపీ ఆదినారాయణ, టిడిపి రైతు అధ్యక్షులు రాజ్ గోపాల్ తదితరులు, నాయకులు, అనుచరులు పాల్గొన్నారు.

# మైనార్టీలను విస్మరిస్తున్న చంద్రబాబు



- ఎంబార్‌కేశన్ పాయింట్ కూటమి ప్రభుత్వం తొలగించడం సరైంది కాదు
- ఇమాం, మౌజన్లకు ఇవ్వాల్సిన పెండిరగ్ వేతనాలు ఇవ్వాలి
- మైనారిటీ విభాగం ప్రధాన కార్యదర్శి, మాజీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్

**అనంతపురం, మార్చి 21 మనంన్యూస్ :** మైనారిటీ విభాగం ప్రధాన కార్యదర్శి, మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్ పేర్కొన్నారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో రాష్ట్ర మైనారిటీ విభాగం ప్రధాన కార్యదర్శి, మాజీ వక్ఫ్‌బోర్డు చైర్మన్‌కాగజ్ ఘర్ రిజ్వాన్, రాష్ట్ర వైసీపీ మైనారిటీ విభాగం కార్యదర్శి రహంతుల్లా, కార్పరేటర్ ఇషాక లతో కలిసి విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పవిత్ర హజ్ యాత్రకు వెళ్ళే వారికి విజయవాడ నుండి ఎంబార్కేశన్ పాయింట్‌ను కూటమి ప్రభుత్వం తొలగించడం సరైంది కాదన్నారు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఎంతో ప్రయాసలతో, కష్టపడి ఇక్కడ ఎంబార్కేశన్ పాయింట్ సాధించామని, కూటమి ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వల్ల విజయవాడ ఎంబర్కేషన్ పాయింట్ తొలగించారన్నారు. గతంలో మన రాష్ట్రం నుండి హజ్ యాత్రకు వెళ్లాలంటే వేరే ప్రాంతాల నుండి వెళ్ళేవారని, 2019లో కూడా హైదరాబాద్ ఎంబార్కేషన్ పాయింట్ నుండి హాజీలు యాత్రకు వెళ్లారని గుర్తు చేశారు. అప్పట్లో తెలంగాణ ప్రభుత్వం మన రాష్ట్ర హాజీలకు సరైన సదుపాయాలు కల్పించలేదని, ఆ తర్వాత మన రాష్ట్రం నుండే హాజీలను హజ్ యాత్రకు పంపిం చాలని అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగిందన్నారు. 2020లో మన రాష్ట్రం విజయవాడ నుండి ఎంబార్కేశన్ పాయింట్ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, 2020, 2021 రెండేళ్లు కరోనా నేపథ్యంలో హజ్ యాత్ర జరగలేదన్నారు. 2022లో కూడా తక్కువ మందిని మాత్రమే అక్కడి ప్రభుత్వం అనుమతించిందన్నారు. 2023లో కేంద్ర ప్రభుత్వానికి అప్పటి వైసీపీ ప్రభుత్వం లేఖ రాయడం జరిగిందని, 2023లో మన రాష్ట్రం నుండి విజయవాడ ఎంబర్కేశాన్ పాయింట్ నుండి 1813 మంది హజ్ యాత్రకు వెళ్లారన్నారు. అదనపు భారాన్ని ఒక్కక్క హాజికి 84 వేల రూపాయలు అప్పట్లో వైఎస్ జగన్ ప్రభుత్వం భరించేలా ఉత్తర్వులు జారీ చేసిందని, హాజ్‌కు వెళ్లకముందే వారి వారి ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. ఇంత కష్టపడి సాధించిన ఎంబార్కేశన్ పాయింట్ తీసేయడం బాధాకరమన్నారు. ఇది కేవలం కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం మాత్రమేనన్నారు. మైనార్టీ వర్గాలను ముఖ్యమంత్రి చంద్రబాబు పూర్తిగా విస్మరించారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రంజాన్ తోఫా రద్దు చేసిందని విమర్శించిన టీడీపీ, జనసేన నాయకులు ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో రంజాన్ మాసం ప్రారంభమై 20 రోజుల్కెనప్పటికీ ఇంకా ఎందుకు రంజాన్ తోఫా ఇవ్వలేదని ప్రశ్నించారు. ఇమాం, మౌజన్లకు ఇవ్వాల్సిన జీతాలు కూడా కొన్ని నెలలు వేసి.. ఇంకా పది నెలలపాటు పెండిరగ్ పెట్టారన్నారు. కేంద్రంలోని టీడీపీ భాగస్వామ్యంలో ఉన్న ఎన్డీయే ప్రభుత్వం ప్రవేశపెట్టబోతున్న వక్ఫ్‌బోర్డు బిల్‌కు బేషరతుగా మద్దతు ఇవ్వబోమన్నారు. కర్ణాటక ప్రభుత్వం అసెంబ్లీలో రెసొల్యూషన్ పాస్ చేసిందో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రెసొల్యూషన్ పాస్ చేసి ముస్లింల మనోభావాలు కాపాడాలన్నారు. సమావేశంలోనాయకులుఅసిఫ్,ఏ1 రఫీ, రియాజ్, ఇమ్రాన్, దాదాపీర్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ, ముస్లింలకు సరుకులు పంపిణీ



**అనంతపురం, మార్చి 21 మనంన్యూస్** : ఉగాది, రంజాన్ పండగ పురస్కరించుకొని నగరంలోని ఆజాద్ నగర్‌లో ఉన్న చంద్రయాన్ సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం నిరుపేద హిందువులకు, ముస్లింలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వక్ఫ్‌బోర్డ్ మాజీ చ్కెర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని మతాలు ఒకటే సారాంశమని, మానవ సేవయే మాధవ సేవ అన్నారు. పేదలకు సహాయం చేయాలని నిర్ణయంతో చంద్రయాన్ సేవా సంస్థ ఆధ్వర్యంలో రంజాన్‌కు ముస్లింలకు, ఉగాదికి హిందువులకు, క్రిస్మస్‌కి క్రైస్తవులకు సరుకులు, ఇతర సామాగ్రి పంపిణీ చేయడం శుభ పరిణామమన్నారు. సమితి చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో మున్ముందు మరిన్ని కార్యక్రమాలు చంద్రయాన్ సేవా సమితి చేయాలని ఆకాంక్షిస్తూ.. ఆ సంస్థ అధ్యక్షుడు చంద్రశేఖర్, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆదరణ సంస్థ నిర్వాహకులు లాల్‌బాషా, జమాతే ఇస్లామి హింద్ నగర జనరల్ సెక్రటరీ హాజీపీరా, రిట్కెర్డ్ టీచర్ ఫక్రుద్దీన్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందజేసిన టిడిపి సీనియర్ నాయకులు





**గుత్తి రూరల్ మార్చి 21 మనం న్యూస్** : గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తల్లి శారదమ్మ, గుమ్మనూరు నారాయణస్వామి భార్య త్రివేణి జ్ఞాపకార్థం శుక్రవారం గర్భిణీ స్త్రీలకు ఉచిత పౌష్టిక ఆహారాన్ని టిడిపి సీనియర్ నాయకులు అందించడం జరిగినది. గుత్తి పామిడి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షుడు ఎం.కె చౌదరి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి నందు గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారాన్ని గుత్తి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మరియు బూత్ కన్వీనర్ సూరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించిన కొత్తపేట గ్రామానికి చెందిన సూరికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు దిల్ కా సీన,బద్రి వలి, కళ్యాణ్ చంద్ర సూరి జక్కలచెరువు ప్రతాప్, తొండపాడు మద్దిలేటి, చికెన్ సీనా, కూటమి నాయకులు, కార్య కర్తలు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది.

# సజావుగా మూడవ రోజు పది పరీక్షలు



**గుత్తిరూరల్ మార్చి 21 మనం న్యూస్:** అనంతపురం జిల్లా గుత్తి మండలంలో శుక్రవారం పదవ తరగతి మూడవ రోజు జరిగిన ఇంగ్లీష్ పరీక్షలకు మొత్తం 1551 మందికి గాను 1521 మంది హాజరైనారని, 30 మంది విద్యార్థులుగైర్హాజరైనారనిమండలవిద్యాధికారి రవి నాయక్ తెలిపారు.మండల విద్యాధికారి రవి నాయక్ మాట్లాడుతూ..శుక్రవారం జరిగిన పరీక్షలకు ఫ్లైయింగ్ స్క్వాడ్ తనిఖీ చేయడం జరిగిందని,అదేవిధంగా ఏపీ మోడల్ స్కూల్, కోట స్కూల్ జరుగుతున్నటువంటి పరీక్షలలో స్థానిక గుత్తి తహసిల్దారు ఓబిలేసు,మున్సిపల్ కమీషనర్ జబ్బర్ మియా ,ఎస్సై ఆశ బేగం మరియు మండల విద్యాశాఖ అధికారి రవి నాయక్ తో కలిసి పర్యవేక్షించడం జరిగిందని తెలిపారు.శుక్రవారం జరిగిన పరీక్షలలో ఎటువంటి అవాంతరాలు చోటు చేసుకోలేదు పరీక్షలు సజావుగా జరిగినాయని తెలిపారు.పరీక్షా కేంద్రాల వద్ద సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 144 సెక్షన్ అమలు చేశామన్నారు.

# బెంగళూరు మేజెస్టిక్‌లో రాయలసీమ డ్రైవర్లపై దాడి అమానుషం

– కర్నాటక డ్రైవర్లుపై చర్యలు తీసుకోండి – మడకశిర డిపో మేనేజర్‌కి ఎన్ఎంయుపి యూనియన్ నాయకులు వినతి

**మడకశిర, మార్చి 21,మనంన్యూస్:** ఇదే నెల 20న గురువారం రాత్రి కర్నాటక రాజధాని బెంగళూరు మేజేస్టిక్ పాయింట్ లో విధులు నిర్వహిస్తున్న రాయలసీమ ప్రాంతానికి చెందిన ఏపీఎస్ఆర్ టీసీ డ్రైవర్లుపై కర్నాటకకు చెందిన ఆర్టీసీ డ్రైవర్లు దాడికి పాల్పడటం అమానుషంనని మడకశిర డిపో ఎన్ఎంయుఏ యూనియన్ నాయకులు తీవ్రంగా ఖండించారు.శుక్రవారం వారు డిఎంకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమడకశిర డిపోలో నెలకున్న సమస్యలపైఎన్నిసార్లు మెమొరండం ఇచ్చినకూడా డిఎం స్పందించకపోవడం వల్ల ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం గురించి చర్చించారు.గుర్తింపు పొందిన అతిపెద్ద సంఘమైన నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ డిపోలో నెలకొన్న అనేక సమస్యల గురించి మెమరాండం ద్వారా చాలాసార్లు విన్నవించుకోవడం జరిగిందన్నారు. కానీ ఎన్ని రోజులైనా ఆ సమస్యల గురించి చర్చించడం గాని, పరిష్కరించడం గానీ చేయలేదన్నారు. డిపో సమస్యలపై, ఉద్యోగుల సమస్యలపై తమరు చూపిస్తున్న ఈ నిర్లక్ష్య వైఖరికి నిరసన తెలియజేస్తూ గుర్తింపు సంఘమైన ఎన్ఎంయుఏ కమిటీ ఆధ్వర్యంలో ఇదేనెల 24,25 సోమ మంగళవారాల్లో రెండు రోజులుగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని తీర్మానం చేయడంజరిగిందన్నారు.ఇదే విషయమై ముందుగా డిఎంకు తెలియజేస్తున్నామని వారు తెలియజేసారు.గురువారం అర్ధ రాత్రి సుమారుగా 23 గంటల సమయంలో బెంగళూరు మేజేస్టిక్ పాయింట్ లో విధులలో ఉన్న ఏపీ ప్రొద్దుటూరు, కదిరి,వైఎస్ఆర్ కడప జిల్లా డిపోలలో పనిచేస్తున్న డ్రైవర్లుపై కర్నాటక డ్రైవర్లు మూకుమ్మడిగా దాడికి పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుని, బెంగళూరు మేజేస్టిక్ పాయింట్ లో ఏపీఎస్ఆర్టీసీ డ్రైవర్లకురక్షణకల్పించాల్సిందిగావారు డిఎం నంద్యాల రామసుబ్బాయ్యను యూనియన్ నాయకులు డిమాండ్‌చేసారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయుఏ నాయకులుడ్రైవర్లు,కండక్టర్లు,సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లా జీడి వ్యవసాయ అధికారి రిజిస్టర్ విధానాలు పరిశీలన

**సింగనమల మార్చి 21 మనంన్యూస్** : జిల్లా వ్యవసాయ అధికారిణి యు ఉమా మహేశ్వరమ్మ శింగనమల వెస్ట్ నరసాపురం ఆకులేడు రైతు సేవా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఏపీ ఎఫ్ ఆర్ రైతుల రిజిస్ట్రేషన్ విధానాన్ని పరిశీలించారు మండలంలో కర్ణాటకం పల్లి నరసాపురం పెద్ద జలాల పురం సలకం చెరువు బుడ్డే పల్లి, మట్లగొంది నిదనవాడా గ్రామాలలో జాయింట్ పి ఎల్ మినహా మిగిలిన భూములకు రైతు రిజిస్ట్రేషన్ అవుతోంది అని వ్యవసాయ సిబ్బంది రైతు రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలనీ ఆదేశించారు. ఈకార్యక్రమంలో రైతులు అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# పంచాయతీ స్థలాలు కాపాడాలి

## డిప్యూటీ తహసీల్దార్‌కు సర్పంచ్ సంధ్య వినతిపత్రం



**చిలమత్తూరు, మార్చి 21,మనంన్యూస్:** మండల కేంద్రమైన చిలమత్తూరు లో పంచాయితీ స్థలాలు కాపాడాలని కోరుతూ స్థానిక సర్పంచ్ సంధ్య డిప్యూటీ తహసీల్దార్ జగన్నాథ్ కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. బస్టాండ్ సమీపంలో ఉన్న ఖాళీ స్థలంలో హాస్టల్ కోసం భవన నిర్మాణం చేస్తున్నారని, దీనివల్ల వారాంతపు సంత జరగడానికి అవకాశం ఉండదని ఆమె ఫిర్యాదలో పేర్కొన్నారు. వారాంతంలో ప్రతి శనివారం ఇదే స్థలంలో సంత జరగడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. దీనివల్ల చాలా మందికి ఉపాధికలుగుతోందనితెలిపారు. ఆటోలు, ఇతర వాహనాలు నిలుపుకోవడానికి అనువుగా ఉన్నదని తెలిపారు. ఇక్కడ భవన నిర్మాణం చేపడితే కార్మికులకు ఉపాధి, పంచాయితీకి ఆదాయం కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైవు రైతులు పండించిన తమ ఉత్పత్తులను ప్రతి శనివారం ఇదేచోట అమ్ముకొని వెళ్తారని తెలిపారు. వ్యాపారాలు కూడా దెబ్బతినే పరిస్థితి ఉందనిఆందోళనచెందారు. హాస్టల్‌కోసంమరో అనువైన స్థలంలో నిర్మించాలని కోరారు. అంతకుముందు హాస్టల్ భవన నిర్మాణం చేపడుతున్న స్థలంలో పంచాయతీ కార్మికులు, సిపిఎం నాయకులతో కలిసి ఆందోళన చేశారు.

# ప్రతి గ్రామపంచాయతీలోనూ 3 నుంచి 5 ఫారం ఫండ్స్ పనులను గ్రౌండింగ్ చేయాలి

## జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



**పుట్టపర్తి, మార్చి21 మనంన్యూస్ :** రాష్ట్ర సచివాలయం నుంచి శుక్ర వారం ప్రపంచ జల దినోత్సవం, పల్లె పండుగ కార్యక్రమంపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు కె.పవన్ కళ్యాణ్ సమీక్ష నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్ లోని కోర్ట్ హాల్ నందు వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పాల్గొన్నారు.- వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీ లోనూ 3 నుంచి 5 ఫారంఫండ్స్ పనులను గ్రౌండింగ్ జరగాలన్నారు. జిల్లాలో 7760 లక్ష్యం కాగా, ఇప్పటిదాకా 1784 ఫారంఫండ్స్ మంజూరు కావడం జరిగగా,840 పూర్తి చేయడం జరిగింది. ప్రతి పంచాయతీలోనూ 3 నుంచి 5 ఫారంఫండ్స్ గ్రౌండ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారు లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పశువుల షెడ్లు కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా నెలాఖరులోపు పూర్తి చేయాలని డ్వామా పిడిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి విజయేంద్రప్రసాద్, జెడ్పి డిప్యూటీ సీఈవో వెంకటసుబ్బయ్య డిపిఓ సమత, గ్రామ వార్డు సచివాల యాల నోడల్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు

# 26న గుడిబండ మండల సర్వసభ్యుల సమావేశం

## - ఎంపీడీఓ గంగాధర్



**గుడిబండ, మార్చి 21,మనంన్యూస్:** ఇదే నెల 26న బుధవారం గుడిబండ మండలం సర్వసభ్యుల సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ గంగా ధర్ తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లా డుతూ స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ భవనంలో ఉదయం 10-30 గంటలకు జరిగే సర్వసభ్యులసమావేశంనకుఎంపీపీ, జడ్పీటీసీ, వైస్ ఎంపీపీలు, మండలంలోని ఎంపీటీసీ, సర్పంచులు, తదితర ప్రజా ప్రతినిధులు హాజరు కావాల్సిందిగా ఆయన కోరారు. అదేవిదంగా మండలంలోని అన్ని శాఖ లకు సంబందించిన అధికారులు తమ శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు తదితర స్పష్టమైన నివేదిలతో తప్పక హాజరు కావాల్సిందిగా ఆయన తెలిపారు. ఈసమావేశంలోవివిధ అంశాలుపట్ల, సమస్యలు, అభివృద్ధి సంక్షేమ పథకాలుపట్ల చర్చించడం జరుగుతుందని ఎంపీడీఓ గంగాధర్ తెలిపారు.

# జగనన్న ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించండి

## - సీపీఎం నేతల డిమాండ్ - నిర్లక్ష్యం చేస్తే తామే అప్పగిస్తామని హెచ్చరిక



**అనంతపురం, మార్చి 21, మనంన్యూస్ :** జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసిపి ప్రభుత్వం నిర్మించిన జగనన్న కాలనీలను లబ్ధిదారులకు వెంటనే అప్పగించాలని సీపీఎం పార్టీ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇదే తరహాలో నిర్లక్ష్య ధోరణులతో వ్యవహరిస్తే తామే వాటిని స్వాధీన పరుచుకుని లబ్ధిదారులకు అప్పగించాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. శుక్రవారం సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ఆలమూరు దగ్గర ఉన్న జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ నల్లప్ప జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ నాగేంద్ర కుమార్, నగర కార్యదర్శి వి.రామిరెడ్డి, నగర కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట్ నారాయణ, ముత్తుజా, ఇర్ఫాన్, గోపాల్, ప్రకాష్ రెడ్డి, మసూద్, కక్కలపల్లి ఓబులేష్, బుల్లె రాజు, జీవ, వెంకటేష్, ఎన్ టి ఆర్ సీన, గఫూర్, ఎర్రి స్వామి, లక్ష్మి నారాయణ, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అనంతపురం నగరము, నారాయణపురం, రాజీవ్ కాలనీ, రుద్రంపేట ఇతర గ్రామాలకు సంబంధించి 24 వేలకు పైగా లబ్ధిదారులకు ఇళ్ల స్థలముతో పాటు ఇళ్లను నిర్మించి ఇస్తామని గత ప్రభుత్వం ఆలమూరు, ఉప్పరపల్లి, కొడిమి, కామారుపల్లి, కక్కలపల్లి తదితర గ్రామాలకు చెందిన భూములలో ఇళ్ళ స్థలాలను మంజూరు చేసి ఇళ్ళ నిర్మాణాన్ని వివిధ కంపెనీలకు చెందిన కాంట్రాక్టర్లకి అప్పజెప్పడం జరిగిందన్నారు. నాసిరకంగా నిర్మించడమే కాకుండా, సరియైన వసతులు లేకుండా, నగరానికి దూరంగా ఉండడంతో లబ్ధిదారులు ఇళ్లల్లోకి వెళ్లడానికి ఆసక్తి చూపడం లేదు. ఆలమూరు గ్రామం కి సమీపాన ఉన్న కొండ దగ్గర 7వేల ఇండ్ల స్థలాలను మంజూరు చేసి ఇప్పటివరకు వివిధ దశలలో ఇళ్ల నిర్మాణం జరిగాయి. 7 వేల ఇళ్ల ల్లో కేవలం 70 ఇళ్ళకు సంబంధించిన లబ్ధిదారులు మాత్రమే కాపురాలు చేస్తున్నారు. మిగిలిన ఇల్లు అసంపూర్తిగా ఉండడం వల్ల లబ్ధిదారులు చేరడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇందులోనూ రెండు వేలకు పైగా ఇళ్ల స్థలాలలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టలేదు. ఇళ్లకు మౌలిక సదుపాయాలు చాలా నామమాత్రంగానే ఉన్నాయి. ప్రధానంగా రోడ్ల సమస్య, తాగునీటి సమస్య, విద్యుత్తు, ఇతర సదుపాయాలు సరిగా లేవు. విద్యుత్ స్తంభాలు సైతం విరిగిపోయి, వాలిపోయిన స్తంభాలు దర్శనమిస్తున్నాయన్నారు. ప్రజలసొమ్మునీళ్లపాలుఅయినట్లుఇక్కడ ప్రజాధనం అయినది. ఇళ్లకు ఉపయోగించే ఇనుము, సిమెంట్ పెల్లలు వృధాగా పడి చెదులు పడుతున్న పట్టించు కున్న వారు కనబడటం లేదు. లబ్ధిదారులు ఇల్లు పూర్తి అయిన తర్వాత 30 వేల రూపాయలు ఇస్తే తప్ప ఇళ్లను స్వాధీనం చేయలేదని లబ్ధిదారులు సిపిఎం నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ఇళ్ల నిర్మాణంపూర్తిఅయినఇళ్లను తక్షణం లబ్ధిదారులకు స్వాధీనం చేయాలని సిపిఎం పార్టీ కోరుతున్నది. లేనిపక్షంలోసిపిఎంపార్టీఆధ్వర్యంలో లబ్ధిదారులను సమీకరించి ఇళ్ల స్వాధీన కార్యక్రమాన్ని చేపడతామని సీపీఎం నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీవాసులు ప్రజాశక్తి సీన, పెరుగు గోపాలు, శంకర్, గౌస్ ,ఇబ్రాయిల్, ఆది, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపర్తి మున్సిపాలిటీ త్రాగునీటి సమస్యపై సీరియస్‌గా స్పందించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

- పుట్టపర్తిలో త్రాగునీటి సమస్య రాకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించిన ఎమ్మెల్యే
- భవిష్యత్తులో త్రాగునీటి ఎద్దడి నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు సూచించిన ఎమ్మెల్యే




**పుట్టపర్తి మార్చి 21 మనం న్యూస్ :** పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని పెద్ద బజారు పీర్ల సావిడి తదితర ప్రాంతాల్లో త్రాగునీటి ఎద్దడి పై మహిళలు రోడ్డు ఎక్కిన విషయంపై ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అత్యంత సీరియస్ అంశంగా పరిగణించారు. పుట్టపర్తి లో తాగునీటి సమస్య తలెత్తకుండా తక్షణం ఏర్పాటు చేయాలని మున్సి పల్ అధికారులపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావతమైతే శాఖాపరమైన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని నీటి ఎద్దడి ఉన్న ఆయా కాలనీలను ముందస్తుగా గుర్తించి తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. ప్రజల సమస్యలు గాలికి వదిలేస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. ఈ విషయాలపై తన దృష్టికి లేదా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి దృష్టికి లేదా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొస్తే సమస్య పరిష్కారానికి ప్రత్యామ్నాయ మార్గాన్ని చూస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు. ఇకపై పుట్టపర్తి మున్సిపల్ పరిధిలో త్రాగునీటి సమస్య ఉన్నట్లు తిరిగి ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తేవారిపై పాలనా పరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని సంబంధిత మున్సిపల్ అధికారులను హెచ్చరించారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి పుట్టపర్తి లో త్రాగునీటి ఎద్దడి పై మీడియాలో వచ్చిన కథనంపై స్పందించి పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద ,త్రాగు నీటి విభాగం అధికారులతో విజయవాడ నుంచి ఫోన్ ద్వారా ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలపై నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రజల ప్రధాన



సమస్యలైన త్రాగునీరు పారిశుద్ధ్యం వైద్యం వంటి విషయాల్లోఅధికారులుబాధ్యత లేకుండా వ్యవహ రిస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరిం చారు. పుట్టపర్తి మున్సిపాలిటీలో రావినీటి ఎద్దడి లేకుండా తక్షణం నివారణ చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు పుట్టపర్తి మున్సిపల్ అధికారులు సంబంధిత ప్రాంతాల్లో ప్రత్యేక ట్యాంకర్ల ద్వారా త్రాగునీటిని సరఫరా చేశారు. సంబంధిత కాలనీలో కాలిపోయిన మోటార్లను వెంటనే మరమ్మతు చేసి నీటిని విడుదల చేసినట్లు మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద తెలిపారు.

# పుట్టపర్తిలో ఘనంగా నారా దేవాన్ష్ బాబు జన్మదిన వేడుకలు

**పుట్టపర్తి మార్చి 21 మనం న్యూస్ :** శ్రీ సత్యసాయి అనుగ్రహ పబ్లిక్ చారి టబుల్ ట్రస్ట్ వారి వృద్ధాశ్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు ముద్దుల మనవడు, యువ నాయకుడు, యువ గళ రథసారథి నారా లోకేష్ ముద్దుల కుమారుడు నారా దేవాన్ష్, చిన్న వయసులోనే తాతకు తగ్గ మనవడిగా, తండ్రికి తగ్గ తనయుడిగా, చెస్ పోటీలలో నెంబర్ వన్‌గా వచ్చి, ప్రపంచ రికార్డ్ సాధించినటువంటి మా భావితరాల భవిష్యత్తు యువ కెరటం నారా దేవాన్ష్ జన్మదినం సందర్భంగా పుట్టపర్తి శాసనసభ్యులు పల్లె సింధూర రెడ్డి ఆదేశాల మేరకు పుట్టపర్తి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సూచనల మేరకు సత్యసాయి బాబా వారి దివ్య ఆశీస్సులు ఎల్లవేళలా దేవాన్ష్‌బాబుపైఉండాలనిప్రత్యేకపూజలునిర్వహించి,అనంతరం వృద్ధాశ్రమంలో పెద్దల మధ్య కేక్ కట్ చేసి, వృద్ధులకు బిస్కెట్స్ మరియు పండ్లను పంపిణీ



చేసారు.. వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులు అందరూ కూడా దేవాన్ష్ కుఅ భగవం తుని ఆశీస్సులు ఏళ్ల వేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, బేకరీ నాయుడు, గంగాద్రి, రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో మాజీ మంత్రి మాజీ ఎమ్మెల్యే వైసిపి శ్రేణులు



**రొళ్ల, మార్చి 21,మనంన్యూస్:** మండల కేంద్రమైన రొళ్ల లక్ష్మీ ప్యాలెస్ లో శుక్రవారం జరిగిన గుడిబండ మండలం, కరికెర పంచాయతీ సర్పంచ్ గౌరమ్మ మనవరాలు వివాహ వేడుకలకు మాజీ మంత్రి ఎచ్.బి. నరసేగౌడ్, మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి, గుడిబండ మాజీ జడ్పీటీసీ వైసిపి జిల్లా కార్యదర్శి జిబి శివకుమార్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన వధువరులను వారు ఆశీర్వాదించారు. ఇరు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసారు. తమ ఆహ్వానం మన్నించి పెళ్లి వేడుకలకు హాజరైన మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే, వైసిపి శ్రేణులకు శాలువా కప్పి, పూలహారాలు వేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గుడిబండ, రొళ్ల తదితర ప్రాంతాలకు చెందిన వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయ భూములకు సంబంధించిన రైతులకు రీ సర్వే పై అవగాహన




**కనేకల్ మార్చి 21 మనంన్యూస్ :** వ్యవసాయ భూములకు సంబంధించిన రైతులకురీసర్వేపైఅవగాహన కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టులో భాగంగాశుక్రవారం మండలంలోని కలేకుర్తి గ్రామంలో ఇంచార్జ్ తహసిల్దార్ నాగరాజు ఆధ్వర్యంలో రీ సర్వే కార్యక్రమం పై అవగాహన ర్యాలీ నిర్వహించి ఆ గ్రామంలోని మారెమ్మ గుడి వద్ద గ్రామ సభను నిర్వహించారు. ఆ గ్రామ ప్రజాప్రతినిధులు, రైతులు, రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు పాల్గొన్నారు.

## కేజీబీవీలో అడ్మిషన్ల కోసం దరఖాస్తుల ఆహ్వానం

### నేటి నుండి ఆన్లైన్ నమోదు ప్రక్రియ ప్రారంభం - ఎస్ఓ నాగరత్నమ్మ

**అగళి, మార్చి 21 మనంన్యూస్** : స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాల యంలో 2025ు 26 సంవత్సరానికి గాను ఆరో తరగతి ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎస్ ఓ నాగరత్నమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరవ తరగతిలోసీట్లుఇంటర్ఫస్టియర్లో సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. అదేవిధంగా 7, 8,9,10,12 తరగతులలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం ఆసక్తి కలిగిన బాలికావిద్యార్థులుఈనెల 22వ తేదీ నుండి ఏప్రిల్ 11వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాల్సిఉంటుందన్నారు.ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనారిటీ, అలాగే దారిద్యరేఖకు దిగువ ఉన్న విద్యార్థులతోపాటు అనాథ పిల్లలు డ్రాప్ ఔట్ అయ్యి బడి బయట ఉన్న పిల్లలు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు స్థానిక కేజీబీవీలో సంప్రదించవచ్చు అన్నారు

# మంత్రి ఎన్ ఎండీ ఫరూఖ్‌కు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శ



**పుట్టపర్తి మార్చి 21 మనంన్యూస్** : రాష్ట్ర మైనార్టీ, న్యాయ శాఖమాత్యులు ఎన్ ఎండీ ఫరూఖ్ సతీమణి షహనాజ్ అకాల మృతిపట్ల మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా ఫోన్‌లో మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్ నుడాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డిపరామర్శించారు. నంద్యాలజిల్లాకుచెందినమైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ నాకు రాజకీయ రంగంగా మంచి మిత్రుడు అత్యంత ఆప్తులు అయిన ఫరూఖ్ సతీమణి షహనాజ్ శుక్రవారం తెల్లవారుజామున హైదారాబాద్‌లోఅకాలమృతి అత్యంత బాధాకరం అని పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు.ఫరూఖ్ కుటుంబ సభ్యులకు తన ప్రగాడ సంతాపం తెలిపారు.ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ఇవ్వాలని అల్లాను ప్రార్థిస్తున్నాను.

# నాటు సారా జోలికి వెళ్ళకండి పిల్లపాపలతో సంతోషంగా జీవించండి

### - నవోదయం 2.0 కార్యక్రమంపట్ల అవగాహన - పిఅండ్ఇ శాఖ ఎస్ఐ శంకర్





**గుడిబండ, మార్చి 21,మనంన్యూస్:** గుడిబండ మండలంజిఎస్ తాండాలో శుక్రవారం నవోదయం 2.0 కార్యక్రమంపట్ల అవగాహన సదస్సు నిర్వహించినట్లు మడకశిర ప్రోహిబిషన్ అండ్ ఎక్స్ సైజ్ శాఖ పోలీసు స్టేషన్ ఎస్ఐ శంకర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో నాటు సారా నిర్మూలనకై రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో నాటు సారా రహిత గ్రామాలుగా ఉండాలన్న సదు ద్దేశంతో సారా జోలికి పోకుండా మీ కుటుంబాలను మీ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరుచుకోవాలని ప్రజలకు ఆయన సూచించారు.సారాజోలికిఎవరైనావెళితేచట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.నవోదయం 2.0 కార్యక్రమం పట్ల ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో గుడిబండ డెప్యూటీ తహసీల్దార్ కళ్యాణ్ చక్రవర్తి, స్థానిక పోలీసుస్టేషన్ ఏఎస్ఐ,పోలీసు కానిస్టేబుళ్ళు, పిఅండ్ఇ శాఖ పోలీసు కానిస్టేబుళ్ళు,మహిళలు, తాండ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు: ప్రశాంతంగా పరీక్షలు

**అగళి,మార్చి 21 మనం న్యూస్:** మండల కేంద్రంలోని'పదవతరగతి' పరీక్షా కేంద్రాల వద్ద అన్ని విధాల సౌకర్యాలను కల్పిస్తూ ఆందోళనకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి ఉత్తీర్ణతను సాధించాలని ఉద్దేశంతో సంబందిత అధికార యంత్రాంగం, స్థానిక ఎస్సై వీరేశ్ ఆధ్వర్యంలో పరీక్షలు ఉన్న ప్రతిరోజు పోలీస్ బందోబస్తుతో మండల కేంద్రంలోని ఏపీ ఆదర్శ పాఠశాల, కేజీబీవీ,ఈ రెండు పరీక్ష కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో పరీక్ష నిర్వహిన్నట్లు తెలిసింది.విద్యార్థినీ విద్యార్థులు నిర్ణిత సమయానికి పరీక్షకు హాజరయ్యారు.ఈ తరుణంలో విద్యార్థులు ఆందోళనకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు




రాసి మంచి ఉత్తీర్ణతను సాధించాలని సంబందిత ఉన్నత అధికార యంత్రాంగం ఒకవైపు ప్రకటిస్తున్నారు.మరోవైపు విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులుసహకరిస్తున్నారు.విద్యార్థులుకూడా ఉత్సాహంగా పరీక్షలు రాస్తున్నారు. ఈ సం దర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ శుక్రవారం జరిగినఇంగ్లీష్‌సబ్జెక్ట్‌పరీక్షకు మం డల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల పరీక్ష కేంద్రానికి 192 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా ముగ్గురు గైర్హాజరై 198 మంది విద్యార్థులు మాత్రమే హాజరై పరీక్ష రాశారని అలాగే కేజీబీవీ పరీక్ష కేంద్రానికి 148 మంది విద్యార్థులు హాజరై పరీక్ష రాయాల్సి ఉండగాముగ్గురుగైర్‌హాజరై145 మంది విద్యార్థులు మాత్రమే హాజరై పరీక్ష రాసారని మండల విద్యాధికారి చంద్రశేఖర్ నాయుడు తెలిపారు. ఈకార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెం టల్ అధికారులు, ఇన్విజిలేటర్లు,పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# కేజీబీవీలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరణ

**బొమ్మనహల్ మార్చి 20 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో 2025-26 విద్యా సంవత్సరం ప్రవేశాలకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆ విద్యాలయ ఎస్ఓ కమలమ్మ ఓ ప్రకటన ద్వారా తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 352 కేజీబీవిల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 6,11 తరగతుల్లో ప్రవేశాల కొరకు ఆన్లైన్ ధరఖాస్తుల స్వీకరణ ఈ నెల 22 నుండి ఏప్రిల్ 11 వరకు అందుబాటులో ఉంటుంది. కావున బాలికలు, అనాధలు బడి బయట పిల్లలు పేదలు ఎస్సీ ఎస్టీ బీసీమైనార్టీ దారిద్ర రేఖకు దిగువన ఉన్న బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వెబ్సైట్ https:apkgbv.apcfss.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంపికైన వారికి ఫోన్ ద్వారా సమాచారం చేరుతుంది. అలాగే మా పాఠశాల నోటీస్ బోర్డు



యందు చూసుకునే వెసులుబాటు కలదు.6 వ తరగతి నందు 40 షీట్లు, ఇంటర్మీడియట్ సిఇసి కోర్స్ నందు 40 సీట్లు ఉన్నాయి. కావున ఆన్లైన్లో దరఖాస్తు చేసుకో వడానికి విద్యార్థులువారి తల్లిదండ్రుల ఆధార్ కార్డులు, విద్యార్థి పాస్ ఫోటో, ప్రొవిజినల్ స్టడీ, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం చిరునామతో కూడిన మొబైల్ నెంబర్ తప్పక ఆన్లైన్ లో జతపరిచి ఈ అవకాశాన్ని తప్పకుండా సద్దినగ పరుచుకోవాలని ఆమె ఓ ప్రకటన ద్వారా కోరారు.

# రైతుల భూములపై దళారులు పెత్తనమా?

### - రెన్యూవబుల్ ఎనర్జీ ఒప్పందాల్లో రైతులకు భద్రత కల్పించే చర్యలు లేవు - గ్రామసభలు నిర్వహించలేదు

### - సంవత్సరం లీజుకు ప్రతి ఎకరానికి వారు చెప్పిందే ధర...!? - ఏపీ రైతు సంఘం రాయదుర్గం తాలుక ప్రధాన కార్యదర్శి తిప్పేస్వామి



**రాయదుర్గం మార్చి 21 మనం న్యూస్ :** నియోజకవర్గంలోని డి.హీరేహాళ్ మండలం గొడిశెలపల్లి,కాదలూరు ఈ రెండు గ్రామాలలో రెన్యూవబుల్ ఎనర్జీ పేరుతో 2వేల ఎకరాలను ప్రైవేటు సంస్థలకు కట్టబెడుతున్నారని ఇందుకు సంబంధించిన ఒప్పందాల్లో రైతులకు భద్రత లేకపోగా నష్టం చేకూర్చేలా రైతులపై భారం మోపేలా ఉన్నాయి రైతుల దగ్గర 30సంవత్సరాలు అగ్రిమెంట్ చేస్తున్నారని, అగ్రిమెంట్లో చాలా లోపాలు ఉన్నాయి అయినా ఆ రెన్యూవబుల్ ఎనర్జీని అదనుగా చేసుకుని గొడిశెలపల్లి, కాదలూరు లోని కొందరు దళారులు రైతులకు డబ్బు ఆశచూపించి ఎకరానికి రూ. 5లక్షల 50వేలు తీసుకుని అందులో పర్సంటేజ్ మాట్లాడుకుని రైతుల నుంచి దళారులు ఆ భూమిని కొని మళ్లీ సోలార్ ఎనర్జీ వారికి 30సంవత్సరాలు లీజుకు ఇస్తున్నారన్నారని ఏపీ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి తిప్పే స్వామి ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా రెన్యూవబుల్ ఎనర్జీ ఒప్పందంలో భాగంగా రైతుల నుంచి తీసుకున్న భూములను బ్యాంకుల్లో తనక పెట్టి రుణం తీసుకునే ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. రైతుల భూములపై తీసుకున్న రుణాలను ఎగ్గిడితే ఆ నష్టాన్ని రైతులు భరించాల్సి వస్తుందన్నారు. కౌలు చేస్తున్న రైతులకు కౌలు కార్డు ఇచ్చే క్రమంలో 11 నెలలకు మాత్రమే గడువు ఇస్తు భద్రత నిచ్చే ప్రభుత్వం. రెన్యూవబుల్ ఎనర్జీ కంపెనీల విషయంలో ఎందుకు ప్రజలకు భద్రతను ఇచ్చే ఆలోచనలు చేయడం లేదు.ఏకంగా 30సంవత్సరాలు ఇచ్చేందుకు అంగీకరించడం ఏమిటని శుటిగా ప్రశ్నించారు.ఎకరానికి భూమిపై నెలకు రూ.5 లక్షలకు మించి సంపా దించుకునే కంపెనీలు రైతులకు మాత్రం ఏడాదికి ఎకరానికి రూ.30వేలు లీజు చెల్లిస్తాం అనడం సరైనది కాదన్నారు. రైతులకు ఎకరానికి నెలకు రూ.30 వేలు లీజు ఇవ్వాలని డిమాండ్ చేశారు కావున దళారుల నుంచి రైతులను కాపాడి రైతులు కోరిన మొత్తానికి భూములను ఎనర్జీ కంపెనీల వారు తీసుకొని రైతుల నుంచి తీసుకున్న భూ యజమానికి అందులో ఉపాధి కల్పించాలని స్థానికంగా ఉండే వారికి ఉద్యోగం ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో స్థానిక గ్రామాల రైతులను కలు పుకొని పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని రెన్యవబుల్ ఎనర్జీ కంపెనీ యాజ మాన్యానికి అధికారులకు ముందస్తుగా హెచ్చరిస్తున్నట్టు ఆయన తెలిపారు.

# పరస్పర సహకారంతోనే ఉపాధి అవకాశాలు సాధ్యం

– ఆన్లైన్ ద్వారా ఇంటరాక్ట్ అయిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

– ఫ్యాకల్టీ డెవలప్మెంట్ కార్యక్రమంలో పాల్గొన్న డిగ్రీ, ఐటిఐ పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపాళ్ళు, అధ్యాపకులు,కియా పరిశ్రమ ప్రతినిధులు




**ధర్మవరం మార్చి 21 మనంన్యూస్ :** పరస్పర అవగాహనతోనే ఉపాధి అవకాశాలు సాధ్యమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారంఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, శ్రీ సత్య సాయి జిల్లా అధికారుల ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆన్లైన్ ద్వారా ఇంటరాక్ట్ అయ్యారు. ముఖ్యంగా నైపుణ్య సమీకరణ, జ్ఞాన అవగాహనలతో జీవనోపాధుల పెంపు వంటి కార్యక్రమాలు సంకల్ప్ పేరుతో నిర్వహించారు. కార్యక్రమంలో సత్యసాయి జిల్లాలోని ప్రభుత్వ,ప్రైవేట్ డిగ్రీ, ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపాళ్ళు పాల్గొన్నారు. వారికి ఎమర్జింగ్ టెక్నాలజీస్, ఇండస్ట్రీస్ తో ఏ విధంగా అనుసంధానం అనే అంశాలపై ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆన్లైన్ ద్వారా అందరితో ఇంట్రాక్ట్ అయ్యారు. జిల్లాలో ఉన్న నైపుణ్య అవకాశాలను కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థుల పట్ల తీసుకోవలసిన బాధ్యతలు,వారికి ఉపాధి అవకాశాలు కల్పించడంలో కళాశాల పాత్ర గురించి ఆయన క్లుప్తంగా వివరించారు. జిల్లాలో పారిశ్రామిక అభి వృద్ధికి అనేక అవకాశాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆయా పరిశ్రమ లకు కావలసిన నైపుణ్యం పెంచే ప్రయత్నంలో వారి సూచనలు, సలహాలు స్వీకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. మంత్రి నియోజకవర్గం ఇంచార్జి హరీష్ బాబు మాట్లాడుతూ స్థానిక యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. జిల్లా యంత్రాంగం, పరిశ్రమల మధ్య సమన్వయం సాధించడం ముఖ్యమన్నారు. పరిశ్రమలు పేర్కొన్న అంశాలను గుర్తించి మెరుగైన శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. సత్యసాయి జిల్లా డి.ఆర్. డి.ఎ పి.డి. నరసయ్య మాట్లాడుతూ జిల్లాలోని కళాశాలలు, పరిశ్రమలు సంయుక్తంగా పనిచేసే యువతీ యువకు లకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ముందుకు సాగాలన్నారు. జిల్లా పరిశ్రమల అధికారి నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఇండస్ట్రీ నైసర్గిక స్వరూపం, ఎటువంటిఉద్యోగఅవకాశాలు లభిస్తున్నాయన్నారు. వాటిని యువతి యువ కులు సద్వినియోగం చేసుకుంటున్నారా లేదా అన్నది గమనించాలని కళాశాల ప్రిన్సిపాల్ కు సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి హరికృష్ణ మాట్లాడుతూ జిల్లాలో జరిగే స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంల గురించి, కళాశాలల ప్రిన్సిపాళ్ళు అందరూ కూడా వారి కళాశాలల్లో ఉన్న కోర్సుల ఆధారంగా ఇండస్ట్రీకి కనెక్ట్ చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతికళాశాలను కూడా ఇండస్ట్రీతో ఎం.ఓ.యు చేయవలసిన అవసరం ఉందని తెలియజేశారు. ప్రస్తుతం జరుగుతున్న ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంని ఉపయోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమ రిసోర్స్ పర్సన్ టి. శ్రీనివాసులు పి.పి.టి ప్రజెంటేషన్ ద్వారా ప్రస్తుత సమాజంలో విద్యార్థులపై ఉపాధ్యాయుల పాత్ర గురించి వివరించారు. అలాగే ప్రస్తుత జనరేషన్ కు అనుగుణంగా టెక్నాలజీని వినియోగించు కోవాలన్నారు. జిల్లా అధికారుల సహకారంతో, విద్యార్థులందరి భవిష్యత్తుకు పునాదులు వేసే విధంగా తగిన చర్యలుతీసుకోవాలన్నారు. ముఖ్యంగాభావితరాలను ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ జె.వి.సురేష్ బాబు మాట్లాడుతూ ఈ వర్క్ షాప్ నిర్వహణకు సహకరించిన రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి హరికృష్ణకు కృతజ్ఞతలు తెలియ జేశారు. రాబోయే రోజుల్లో జిల్లాలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో కియా పరిశ్రమ ప్రతినిధి పాల్గొని వారి పరిశ్రమలకు కావలిసిన నైపుణ్యాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిం చారు. అనంతరం హాజరైన వారికి సర్టిఫికెట్లు ప్రధానం చేసారు. కార్యక్రమంలో పలువురు పారిశ్రామిక వేత్తలు, మానవ వనరుల విభాగం ప్రతినిధులు,వివిధ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్ళు, వివిధ పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపాళ్ళు, జిల్లా పారిశ్రామిక శిక్షణ సంస్థ ఐటిఐ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# 23న రాష్ట్రీయ ఆయుష్ మెడికల్ అసోసియేషన్ నూతన కమిటీ ఏర్పాటు

– గోకుల్ ఆయుర్వేదిక్ హాస్పిటల్లో సమావేశం – రామ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పోగుల కుమారయ్య



**అనంతపురం, మార్చి 21 మనంన్యూస్ :** రాష్ట్రీయ ఆయుష్ మెడికల్ అసోసియేషన్ ను మరింత బలోపేతం చేయడంలో భాగంగా ఆయుష్ డాక్టర్ల ఐక్యతను చాటుతూ ఒక గొప్ప వేదిక కావాలన్న సంకల్పంతో రాజకీయాలకు అతీతంగా అంకితభావంతో ప్రతి జిల్లాలో రాష్ట్రీయ ఆయుష్ మెడికల్ అసోసియేషన్ కమిటీలు వేస్తున్నట్లు రామ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పోగుల కుమారయ్య తెలిపారు. ఈనెల 23వ తేదీ అనంతపురం మొదటి రోడ్డు గోకుల్ ఆయుర్వేదిక్ హాస్పిటల్లో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఆయుష్లో ఉన్న సమస్యల గురించి, రాష్ట్ర ఆయుష్ మెడికల్ అసోసియేషన్ అజెండా, లక్ష్యాలను తెలియజేస్తూ.. సభ్యత్వంగురించిచర్చించడం జరుగుతుందన్నారు. లైఫ్, అన్యువల్ సభ్యత్వం తీసుకున్న వారి నుండి జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగుతు ందన్నారు. ఈ సమా వేశంలో గౌరవ అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి, ట్రెజరర్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరుగుతుంది అన్నారు. ఆయుష్ వైద్య విద్యార్థి మెడికోస్ నుండి విద్యార్థి విభాగ నాయకులను ఎన్నుకోవడం జరు గుతుందని, విధిగా ఆయుష్ మెడికోస్ పాల్గొనాలని కోరారు. ఆయుష్ డాక్టర్లందరూ ఈ సమావేశానికి హాజరై రాష్ట్రీయ మెడికల్ అసోసియేషన్లో సభ్యులుగా నాయకులుగా కొనసాగాలని తద్వారా రాష్ట్రీయఆయుష్మెడికల్అసోసియేషన్ శక్తివంత మైన అసోసియేషన్ గా అభివృద్ధి చెందడానికి వైద్య విధానాలను మరింతగా ప్రజలకు దగ్గరయ్యే విధంగాప్రధాన పాత్ర పోషించాలని డాక్టర్ పోగుల కుమారయ్య పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి రాష్ట్రీయ ఆయుష్ మెడికల్ అసోసియేషన్ సదరన్ స్టేట్స్ కోఆర్డినేటర్ డాక్టర్ వీరబోయిన నాగేశ్వర రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు, రాష్ట్ర ఉమెన్ కోఆర్డినేటర్స్ డాక్టర్ ఎం శాంతి ప్రియ, డాక్టర్ బి.ఎన్ రజిత యాదవ్ పరిశీలకులుగా హాజరవుతారన్నారు.

# నిబంధనలు పాటిస్తూ వాహనం నడపాలి





**బొమ్మనహాళ్ మార్చి 21 మనం న్యూస్ :** నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలంటూ శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఆటో డ్రైవర్ల కు రోడ్డు సేఫ్టీ, ట్రాఫిక్ సేఫ్టీ లపై స్థానిక ఎస్సై నబి రసూల్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్లు విధిగా యూనిఫాం ధరించాలి,డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదు, డ్రైవర్ సీట్ పక్కన ప్రయా ణికులను ఎక్కించుకోరాదు వాహనలకు సంబం ధించి అన్ని ధ్రువపత్రాలను అందుబాటులో ఉం చుకోవాలన్నారు. మద్యం సేవించి,సెల్ఫోన్లో మాట్లాడుతూ వాహనం నడపరాదని సూచించారు. ప్రమాదాల నివారణలో తమవంతుగా తోడ్పాటును అందించాలని కోరారు. అలా కాదని ఎవరైనా రోడ్డు భద్రత నిబంధనలో అతిక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పాస్టర్ల గౌరవ వేతనం జివో విడుదలపై హర్షం

– టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు




**అనంతపురం, మార్చి 21, మనంన్యూస్ :** అనంతపురం తెలుగుదేశం అర్బన్కార్యాలయంలోవిలేకరులసమావేశంలోఈటె స్వామిదాసు మాట్లాడుతూ కూటమిప్రభుత్వంపాస్టర్స్గౌరవ వేతనం జీవో విడుదల చేయడం సంతోషంగా ఉందని అన్నారు. పాస్టర్స్ గౌరవ వేతనాలకు 3 నెలలకు 12.82 కోట్లు విడుదలచేయడం జరిగిందని తెలిపారు. మొత్తం 8,427 పాస్టర్స్ కు నెలకు 5000చొప్పునగౌరవవేతనంఇస్తారనిచెప్పారు. క్రైస్తవుల మైనార్టీ ల సంక్షేమానికి ప్రభుత్వంపూర్తిగాకట్టుబడిఉందనిఅన్నారు. గతప్రభుత్వంక్రిస్టియన్ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేసిందని అన్నారు. ఈ సందర్భంగా పాస్టర్స్ తరుపున ముఖ్య మంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు కు, మైనార్టీ శాఖ మాత్యులు ఫరూక్ కు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు ధన్యవాదాలు తెలిపిన పాస్టర్స్. ఈ కార్యక్రమం లో రాయలసీమ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవ కృపాదాసు, పాస్టర్ ఇస్సాక్, పాస్టర్ డేవిడ్, పాస్టర్ డేవిడ్ పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న సీఐ



**అనంతపురం మార్చి 21 మనంన్యూస్ :** అనంతపురం టూ టౌన్ సిఐ శ్రీకాంత్మానవత్వాన్నిచాటుకున్నారు. విధి నిర్వహణలో భాగంగా నగరంలోని జడ్జి బంగ్లా సమీపంలో అటువైపు వెళ్తున్నారు. అదే సమయంలో అటు వైపుగా వస్తున్న టూ వీలర్ పై నుండి మహిళ జారి కింద పడింది. టూ వీలర్ నుంచి మహిళకింద పడటంతో.. ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. అటు వైపుగా వెళు తున్నటూ టౌన్ సీఐ శ్రీకాంత్ వెంటనే తన వాహనం ఆపి.. గాయపడ్డ మహిళను ఆటోలో ఆస్పత్రికి పంపించారు. మరో వైపు ఆటోకు అడ్డుగా ఉన్న ట్రాఫిక్ క్లియర్ చేశారు. ఒకవైపు మహిళను ఆస్పత్రికి పంపి.. మరో వైపు ట్రాఫిక్ క్లియర్చేసినటూటౌన్సీఐశ్రీకాంత్ మానవత్వాన్ని చూసి అక్కడే ఉన్న ప్రజలు.. సీఐశ్రీకాంత్నుఅభినందిస్తూ..ఆయనమానవతాదృక్పథానికిహాట్సాఫ్ చెప్పారు.

# నిబంధన ప్రకారం ప్రవేట్ విద్యాసంస్థలు అడ్మిషన్లు చేపట్టాలి



**హిందూపురం మార్చి 21 (మనంన్యూస్):** హిందూపురం ప్రాంతంలో ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు ప్రైవేట్ విద్యాసంస్థలు అడ్మిషన్లు చేపట్టా లని ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శిచంద్రశేఖర్ ఓ ప్రకటనలో పేర్కొ న్నారు,ఈ సందర్భంగా ప్రస్తుతం పదవ తరగతి పరీక్షలుజరుగుతున్నప్పటికీ కొన్ని విద్యాసంస్థలు ముందస్తుగానే అడ్మిషన్లు నిర్వహిస్తుండడం పద్ధతికాదనిఈవిషయంపైసంబంధిత అధికారులు ఆరా తీయాల్సిన అవసరం ఎంతైనాఉందనిఆయన పేర్కొన్నారు,ప్రైవేట్ విద్యా సంస్థల నిబంధనవిరుద్ధంగా వ్యవహరిస్తే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు,తమ పిల్లలు భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఆలోచించి నిబంధనల మేరకు నిర్వహించే ప్రైవేట్ పాఠశాల లు, ప్రైవేట్ కళాశాలలో చేర్పించి వారి అభివృద్ధికి దోహదపడాలని కోరారు, సంబంధితఅధికారులు ప్రైవేట్ విద్యాసంస్థలపై గట్టి నిఘా వేయాలని డిమా ండ్చేశారు,నిబంధనలమేరకుప్రైవేట్విద్యాసంస్థలఫీజులు నిర్ణయించాలి, నిర్దేశి ంచినసమయంలోవిద్యార్థులఅడ్మిషన్లుచేపట్టాలనికోరారు, ఇదే విధంగా ప్రభు త్వనిబంధనకువిరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలపై తగు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు.